ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 27.08.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్‌లోని చారిత్రక మీర్ ఆలం చెరువును ప్రముఖ ఫ్యామిలీ టూరిస్టు హబ్‌గా తీర్చిదిద్దే చర్యలలో భాగంగా జరుగుతున్న ఆధునీకరణ పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఆకస్మికంగా పరిశీలించారు.

2. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , కర్ణాటక ఇంధన శాఖ మంత్రి కేజే జార్జ్ తో బెంగళూరులో ఈరోజు సమావేశమై సింగరేణి బొగ్గు సరఫరాపై సమీక్షించారు.

3. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ తరహా పాలన సాగిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మండిపడ్డారు. పాలిటెక్నిక్ విద్యార్థుల కు మద్దతు తెలిపిన బీజేపీ నాయకుల అరెస్టులను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు.

4. రాష్ట్రంలో వచ్చే ఏడు రోజుల పాటు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

**హబ్**

హైదరాబాద్‌లోని చారిత్రక మీర్ ఆలం చెరువును ప్రముఖ ఫ్యామిలీ టూరిస్టు హబ్‌గా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం చెరువు ఆధునీకరణ పనులను ఆకస్మికంగా పరిశీలించి , నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇక్కడ ఐకానిక్

సస్పెన్షన్ బ్రిడ్జి నిర్మాణం, వాటర్ స్పోర్ట్స్, ఐలాండ్ల అభివృద్ధి పనులు సాగుతున్నాయి. ఇప్పటికే సస్పెన్షన్ బ్రిడ్జి పైలింగ్ పనులు 50 శాతానికి పైగా పూర్తయ్యాయి. ఈ చెరువును సమీపంలోని నెహ్రూ జులాజికల్ పార్కుతో అనుసంధానిస్తూ పచ్చని పార్కులు , ఫుడ్‌కోర్టులు, చిన్నారుల ఆట స్థలాలను అభివృద్ధి చేయనున్నారు. మురుగు నీరు చేరకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

డెస్క్

**భట్టి**

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బెంగళూరులో కర్ణాటక ఇంధన శాఖ మంత్రి కేజే జార్జ్‌తో సమావేశమై సింగరేణి బొగ్గు సరఫరాపై సమీక్షించారు. చత్తీస్‌గఢ్ , ఒడిషాల్లోని బొగ్గు గనుల మైనింగ్‌లో సింగరేణి , కర్ణాటక జెన్కో ఉమ్మడి భాగస్వామ్యంపై చర్చించగా కర్ణాటక మంత్రి సానుకూలంగా స్పందించారు. కర్ణాటక విద్యుత్ అవసరాల కోసం రోజుకు 4 బొగ్గు రేకలను నిరంతరాయంగా సరఫరా చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు.

డెస్క్

**మేళా**

హైదరాబాద్‌లోని హెచ్ఎండీఏ గ్రౌండ్‌లో 20వ గ్రాండ్ నర్సరీ మేళాను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈరోజు ప్రారంభించారు. ఆగస్టు 27 నుండి 31 వరకు ఐదు రోజుల పాటు జరగనున్న ఈ ప్రదర్శనలో దేశవ్యాప్తంగా తెచ్చిన విభిన్న రకాల మొక్కలతో 110కి పైగా స్టాల్‌స్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పెరుగుతున్న కాలుష్యం, మానసిక ఒత్తిడిని జయించేందుకు ప్రతి ఇంట్లో మొక్కలు పెంచే సంస్కృతిని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. 20 రూపాయల నుండి రెండున్నర లక్ష రూపాయల విలువైన అరుదైన మొక్కలతో పాటు ఆర్గానిక్ ఎరువులు , కుండీలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి.

డెస్క్

**బీజేపీ**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ తరహా నిరంకుశ పాలన సాగిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మండిపడ్డారు. తార్నాకలోని తన నివాసంలో పోలీసుల గృహనిర్బంధం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రామంతపూర్ పాలిటెక్నిక్ విద్యార్థులను పరామర్శించేందుకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడం ప్రభుత్వ పిరికితనానికి నిదర్శనమన్నారు. జీవో 97 ద్వారా ఈసెట్ అవకాశాలను దూరం చేసి పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును ప్రభుత్వం అంధకారంలోకి నెట్టిందని ఆరోపించారు. కంటితుడుపు కమిటీలను పక్కనబెట్టి జీవో 97ను బేషరతుగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

డెస్క్

**కిషన్ రెడ్డి**

పాలిటెక్నిక్ విద్యార్థుల శాంతియుత ఆందోళనలకు మద్దతు తెలిపిన బీజేపీ నాయకుల అరెస్టులను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. తెలంగాణలో కాంగ్రెస్‌ది ప్రజా పాలన కాదని, పోలీసుల నిర్బంధ పాలన అని విమర్శించారు. రామంతపూర్ పాలిటెక్నిక్ విద్యార్థులకు మద్దతుగా వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీఛార్జీలు , అరెస్టులు చేయించడం దారుణమన్నారు. పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను దెబ్బతీస్తూ, ఉన్నత విద్య అవకాశాలను దూరం చేసే వివాదాస్పద జీవో 97ను తక్షణమే బేషరతుగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల సాధన కోసం బీజేపీ అండగా నిలబడి పోరాడుతుందని స్పష్టం చేశారు.

డెస్క్

**రోడ్డు భద్రత**

హైదరాబాద్ నగరం , ఓఆర్ఆర్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ నియంత్రణ , రోడ్డు భద్రతపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

అధికారులను ఆదేశించారు. ఈరోజు సచివాలయంలో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిర్వహణ కోసం టీజీ-టీమార్స్ పేరుతో ప్రత్యేక స్వతంత్ర వ్యవస్థను , ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ డేటా ప్లాట్‌ఫామ్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. సిగ్నలింగ్ వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు ఏఐ ఆధారిత సాంకేతికతతో పైలట్ ప్రాజెక్టులు చేపట్టాలని తెలిపారు. ప్రమాదాల నివారణకు మున్సిపల్ , పోలీస్, రవాణా శాఖలు సమన్వయంతో పనిచేసి డీపీఆర్‌ను త్వరగా సిద్ధం చేయాలని ఆదేశించారు.

డెస్క్

**గవర్నర్ హాస్పిటల్**

అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ హైటెక్ సిటీలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్న తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. రేవంత్ రెడ్డి , ఎంపీ వేం నరేందర్ రెడ్డి ఈ మధ్యాహ్నం పరామర్శించారు. గవర్నర్ ఆరోగ్య పరిస్థితిని గురించి ఆరా తీశారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆస్పత్రి వైద్యులకు సూచించారు. గవర్నర్ త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

డెస్క్

**మాజీ మంత్రి హరీష్ రావు అరెస్ట్**

హన్మకొండ కలెక్టరేట్ వద్ద టీఎన్జీవోలు నిర్వహించిన ధర్నాలో మాజీ మంత్రి , బీఆర్ఎస్ శాసనసభపక్ష ఉపనేత హరీష్ రావు పాల్గొన్నా రు. అనంతరం హనుమకొండలో పాలిటెక్నిక్ విద్యార్థులకు సంఘీభావంగా ధర్నాకు యత్నించగా , ఆయనను పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు . ఈ క్రమంలో బీఆర్ఎస్ నాయకులకు , పోలీసులకు మధ్య తోపులాట జరగటంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. అనంతరం హరీష్ రావు , ఎర్రబెల్లి దయాకర్ రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, వినయ్ భాస్కర్ లను స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ... ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే రేవంత్ సహించలేకపోతున్నారని విమర్శించారు. ప్రతిపక్షంగా ప్రభుత్వాన్ని ప్రశ్నించడం తమ బాధ్యత అని ఆయన అన్నారు.

పీటీసి, వరంగల్

**KHELO-INDIA-DIALOGUE HYD**

వికసిత్ భారత్' యూత్ పార్లమెంట్ విజేత, 'మై భారత్' వాలంటీర్ ప్రగతి ఈరోజు హైదరాబాద్ లోని ఇఫ్లూ లో జరిగిన ఖేలో ఇండియా సంవాద్ కార్యక్రమంలో పాల్గొని క్రీడల ప్రాముఖ్యతను వివరించారు. 'నషా ముక్త్ భారత్ ' ప్రచారంలో భాగంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, స్పోర్ట్‌ను తమ జీవితంలో భాగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

**SOUND BYTE ... PRAGATHI**

HYD – PTC

**వాతావరణం**

రాష్ట్రంలో వచ్చే ఏడు రోజుల పాటు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈరోజు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, నల్గొండ సహా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయంటూ పసుపురంగు హెచ్చరిక జారీ చేసింది.

పీఎన్

**గవర్నర్**

రక్షాబంధన్ పర్వదినం అన్నాచెల్లెళ్లు , అక్కాతమ్ముళ్ల మధ్య పవిత్రమైన ప్రేమానురాగాలు , నమ్మకం, ఆత్మీయతకు ప్రతీకగా నిలుస్తుందని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. రక్షాబంధన్ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పండుగ కేవలం ఒక సంప్రదాయం మాత్రమే కాదని , పరస్పర గౌరవం, ఆప్యాయత, రక్షణ, అండగా నిలిచే స్ఫూర్తికి నిదర్శనమని గవర్నర్ పేర్కొన్నారు.

Desk

**ఆది శ్రీనివాస్**

స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందుతాయని , ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా , రుద్రంగి మండలంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన

మాట్లాడుతూ... అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**బీజేవైఎం**

కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల అవలంబిస్తున్న వైఖరిని నిరసిస్తూ , భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో ఈరోజు వరంగల్ కాశీబుగ్గ జంక్షన్‌లో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేక నినాదాలు చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను నిరసనకారులు దగ్ధం చేశారు. ఈ నిరసనలో బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొన్నారు.

పీటీసి, వరంగల్

**ఎస్పీ రోహిత్ రాజు**

అధిక వడ్డీలకు రుణాలు ఇచ్చి ప్రజలను వేధించేవారిని , ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగులను మోసం చేసేవారిని ఉపేక్షించేది లేదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హెచ్చరించారు. ప్రైవేట్ వ్యక్తుల వద్ద రుణాలు తీసుకునే ముందు వడ్డీ , తిరిగి చెల్లింపు నిబంధనలను పూర్తిగా తెలుసుకోవాలని ప్రజలకు సూచించారు. అదే విధంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ముందస్తుగా డబ్బులు వసూలు చేసే మోసగాళ్ల పట్ల నిరుద్యోగ యువత అప్రమత్తంగా ఉండాలని , ఉద్యోగాల వివరాలను సంబంధిత సంస్థల అధికారిక మార్గాల ద్వారా నిర్ధారించుకోవాలని సూచించారు.

పీటీసీ- భద్రాద్రి కొత్తగూడెం

**ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి**

ఉద్యోగుల సంఘాల ఐకాస ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఈరోజు మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐకాస రాష్ట్ర నాయకుడు మందడి ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ ... ఉద్యోగులు , ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

పీటీసీ, యాదాద్రి భువనగిరి

**మహాధర్నా - నిర్మల్**

నిర్మల్ లో జరిగిన నిరసన కార్యక్రమంలో  టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడుతూ ... కొత్తగా ఉద్యోగులకు కల్పిస్తున్న హెల్త్ స్కీం సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పిటిసి, నిర్మల్

**SIRపై ఎమ్మెల్యేల దృష్టి**

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (    SIR)లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని బొమ్మలరామారం మండలం రంగాపూర్, రామస్వామి తండాల్లో నిర్వహించిన గ్రామ సభలకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హాజరయ్యారు.

పీటీసీ, యాదాద్రి భువనగిరి

**ఎస్ఐఆర్  నోటీసులు**

జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఓటర్లకు నోటీసులు జారీ చేసే ప్రక్రియ ప్రారంభమైంది. నోటీసులు అందుకున్న ఓటర్ల విచారణ ఈ రోజు నుంచి సెప్టెంబరు 20 వరకు కొనసాగనుంది.

పిటిసి, జోగులాంబ గద్వాల